క్లుప్తంగా

గడువు పెంచాలి



ఎస్ఎస్ తాడ్వాయి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పెంచాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ వరకు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే వీలు ఉందని తెలిపారు. కానీ ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో మారుమూల ప్రాంతంలోని రోడ్లు ధ్వంసమై రవాణా సౌకర్యానికి అంతరాయం కలిగిందన్నారు. మండలంలోని మారుమూల గ్రామాలైన లింగాల, బంధాల గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం లేదన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ స్పందించి దరఖాస్తు గడువు పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, మాజీ చైర్మన్ పాక సాంబయ్య, సర్పంచ్ ఇర్ప సునీల్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ముజాఫర్ హుస్సెన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు యానాల సిద్ధిరెడ్డి, జగదీష్, పాలకుర్తి రవి, పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన ఎస్సై



వెంకటాపురం(ఎం): మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఖాజామొయినొద్దీన్‌ను స్థానిక ఎస్సై తాజుద్దీన్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. మండల స్థితిగతులపై చర్చించారు.

విస్తృత ప్రచారం..



వెంకటాపురం(ఎం): మండలంలోని జవహర్ నగర్, లింగాపూర్, వెంకటాపురం గ్రామాల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించినట్లు తహసీల్దార్ ఖాజా మోయినొద్దీన్, ఎస్సై తాజుద్దీన్‌లు తెలిపారు. ఓటు హక్కు వినియోగం, దాని ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈవీఎంల ద్వారా ఓటు ఎలా వేయాలో ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిషోర్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



ఎస్ఎస్‌తాడ్వాయి: మండల ప్రజలు అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి రణధీర్ అన్నారు. ప్రభుత్వం పీహెచ్‌కి కేటాయించిన 108, 102 అమ్మఒడి నూతన అంబులెన్స్‌లను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రణధీర్ మాట్లాడుతూ అంబులెన్స్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రజలు ఆపద సమయంలో అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ యుగేందర్, పైలెట్ కృష్ణ, 102 అమ్మఒడి కెప్టెన్ రాకేష్‌లు ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

వాజేడు: ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యను చదవాలనుకునే విద్యార్థులు స్థానిక ఉన్నత పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనె 10వ తేదీలోపు ఎలాంటి అదనపు రుసుం లేకుండా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అపరాధ రుసుం చెల్లించి ఈనెల 31వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించాలని కోరారు.

క్రీడల్లో రాణించాలి

వాజేడు: యువకులు క్రీడల్లో రాణించాలని కృష్ణాపురం సర్పంచ్ పూనెం నాగచంద్ర సూచించారు. గ్రామంలో సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం మండల స్థాయి వాలీబాల్ పోటీలు జరిగాయి. సర్పంచ్ ఆదివాసీ జెండా ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. రఘుపతి, విజయ్‌బాబు, నవీన్, మడే వేణు, కిరణ్, అశ్వపతి, ఆనందరావు, పాయం వేణు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

వెంకటాపురం(కె) : మండలంలోని చొక్కాల గ్రామ సమీపంలో సోమవారం ఎస్సై ఆశోక్ వాహనాలను తనిఖీ చేశారు. మండల కేంద్రంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వాజేడు మండలంకు వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేశారు.

పీహెచ్‌సీలో పెరుగుతున్న ప్రసవాలు

- నెలలో 18 డెలివరీలు
- జిల్లాలో తాడ్వాయి పీహెచ్‌సీ టాప్
- డాక్టర్లను అభినందించిన డీఎంహెచ్ఓ



మండల కేంద్రంలోని పీహెచ్‌సీ

ఎస్ఎస్‌తాడ్వాయి: తాడ్వాయి పీహెచ్‌సీలో ప్రసవాలు అధిక సంఖ్యలో నమోదువుతున్నాయి. రోజు రోజుకు డెలివరీల సంఖ్య పెరుగుతోంది. జిల్లాలో 15 పీహెచ్‌సీల్లో కంటే తాడ్వాయి పీహెచ్‌సీలో ఒక జులై నెలలో 18 ప్రసవాలు నమోదు అయ్యాయి. వైద్యులు ఒకే రోజు ఐదు సాధరణ డెలివరీ చేశారు. ఒక నెలలో 18 డెలివరీ కేసులు నమోదు అవడంతో తాడ్వాయి పీహెచ్‌సీ రికార్డు స్థాయిలో నిలిచింది. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పని చేస్తున్న వైద్యాధికారులు అడెపు చిరంజీవి, రణధీర్‌లను, సిబ్బందిని జిల్లా అధికారులు అభినందిస్తున్నారు.

పెరుగుతున్న ప్రసవాల సంఖ్య

పీహెచ్‌సీలో ప్రసవాలు అధిక సంఖ్యలో పెరుగుతున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల టార్గెట్ లక్ష్యాన్ని చేరుతుంది. డెలివరీల టార్గెట్‌లో జిల్లాలోని అన్నీ పీహెచ్‌సీల్లో తాడ్వాయి పీహెచ్‌సీ మొదటి స్థానంలో నిలుస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అంటేనే బయపడే వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు మెరుగు పడడంతో వైద్యాధికారులు అందిస్తున్న సేవలకు గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. డెలివరీ అయిన మహిళలకు తల్లిబిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నుంచి న్యూట్రీషన్ కిట్లను అందజేస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో కంటే ప్రభుత్వ ఆస్పతుల్లో సకల వైద్య సేవలు అందుతున్నాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. మహిళలు గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవమయ్యే వరకూ వైద్య సిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటున్నారని వెల్లడిస్తున్నారు. వారు తీసుకోవాల్సిన ఆహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించి సూచనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిజరన్ కేసుల కంటే సాధరణ డెలివరీ కేసులే అధికంగా నమోదువుతున్నాయని వైద్యులు వెల్లడిస్తున్నారు.

డెలివరీలపై ప్రత్యేక దృష్టి..



ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలపై ప్రత్యేక దృష్టి వహిస్తున్నాం. ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రసూతి మహిళలకు అన్నీ వసతులు కల్పించి వైద్య సేవలందిస్తున్నాం. తాడ్వాయి పీహెచ్‌లో ఒక నెలలో 18 ప్రసవాలయ్యాయి. ఒకే రోజులో ఐదు సాధరణ డెలివరీలు సక్సెస్ చేశాం. వైద్యాధికారుల చిరంజీవి, రణధీర్, సిబ్బంది సేవలు అభినందనీయం. **- అల్లెం అప్పయ్య, డీఎంహెచ్ఓ**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



నియామక పత్రాలు అందజేస్తున్న అశోక్

ములుగు: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచించారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు చాంద్‌పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పల్లె జైపాల్‌రెడ్డి, చెన్నోజు సత్యనారాయణ, ఎండీ ఖలీల్‌ఖాన్, వల్లెపల్లి శివప్రసాద్, పాశం మాధవ రెడ్డి, మన్నెం సునీల్, ప్రధాన కార్యదర్శులుగా లాదే శ్యామ్ రావు, మిలుకూరి ఐలయ్య, వెంగల బుచ్చిరెడ్డి, జాలపు అనంతరెడ్డి, కాకర్లపూడి విక్రాంత్, జిల్లా అధికార ప్రతినిధులుగా కొండం రవీందర్ రెడ్డి, ముసినపల్లి కుమార్‌గౌడ్, ఎండీ అహ్మద్‌పాషా, కోడూరి రమేష్, ముక్కెర లాలయ్య, అయ్యోరి యానయ్య, జెట్టి సోమయ్య, ప్రచారకార్యదర్శులుగా అశోక్, కుమార్, దేవేంద్రచారి, జనార్దన్‌రెడ్డి, బాలకృష్ణ, పున్నారావు, సుమన్, కార్యనిర్వాహక కార్య దర్శులుగా కుతుబుద్దీన్, శ్రీనివాస్, చంద్రశేఖర్, కోశాధికారులుగా సురేందర్, జిల్లా కార్యదర్శులుగా రాజు, రవికుమార్, వెంకన్న, రాజిరెడ్డి, కబీర్, వీరేశం, సత్తిరెడ్డి, రమేష్, హరిప్రసాద్, దేవేందర్, సారయ్య, భగవాన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులుగా రమణారెడ్డి, జయమ్మ, సత్యనారాయణరావు, సాంబయ్య, శ్రీను, కార్యవర్గ సభ్యులుగా భిక్షపతి, బాబూరావు, జైపాల్‌రెడ్డి, ఉమాదేవి, రజిత, పూర్ణచందర్, కృష్ణ, నాగరాజు, రమేష్, రమేష్‌కుమార్, ఆనందరావు, పోషయ్య, సమ్మయ్య, హనుమంత రెడ్డి, సాంబశివ రావు, పవన్, విజయలక్ష్మి, రవి, చిన్నమ్మ, చిరంజీవిలను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవియాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, చాంద్‌పాషా, చంద్రమౌళి, భరత్, శ్రీనివాస్, ఓంప్రకాష్, భిక్షపతి, శ్యామ్, జైపాల్‌రెడ్డి, షకీల్ హైమద్ పాల్గొన్నారు.

విరాళాల సేకరణ



ములుగు రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు సాయం అందించేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ మేరకు సోమవారం గోవిందరావుపేట మండలంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరిపెల్లి జీవన్ విరాళాలు సేకరించారు. వరద కారణంగా పస్రా గ్రామంలోని ఎస్సీ కాలనీ , ప్రాజెక్టునగర్‌లో నష్టపోయిన ప్రజలకు దాతలు అండగా నిలవాలని కోరారు. బాధితులకు సాయం అందించేందుకు ఎస్ఎఫ్ఐ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్, రాజు, యశ్వంత్, నాగరాజు, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

వాజేడు: మండలంలోని జగన్నాథపురం జాతీయ రహదారిపై ఎస్సై వెంకటేశ్వర్‌రావు సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలకు వచ్చిపోయే వాహనాల్లో సోదాలు చేశారు. వాజేడు, భద్రాచలం రహదారిపై వచ్చి వెళ్లే వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అర్హుల జాబితా వెంటనే ప్రకటించాలి



రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ములుగు : డబుల్ బెడ్రూం అర్హుల జాబితాను ప్రకటించాలని ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు మంజుల భిక్షపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని జాతీయ రహదారిపై సోమవారం నిరుపేదలతో కలిసి ధర్నా చేపట్టారు. దీంతో వాహనాలు భారీగా నిలిచి పోవటంతో సీఐ రంజిత్ కుమార్, ఎస్సై లక్ష్మారెడ్డిలు అక్కడకు చేరుకొని ధర్నాను విరమింపజేశారు. అనంతరం మాట్లడుతూ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రత్నం, లక్ష్మి, ఝాన్సీ, తదితరులు ఉన్నారు.

శ్రీనివాసచార్యులకు సన్మానం



వెంకటాపురం(ఎం): హైదారాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని నర్సాపూర్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సముద్రాల శ్రీనివాస చార్యులకు లలిత కళాసమాఖ్య సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ 'వ్యాఖ్యాన వైభవ రత్నాకర ఆవార్డు'ను అందించింది. ఈ సందర్భంగా అవార్డు పొందిన శ్రీనివాసచార్యులను ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు సోమవారం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం నాయకులు ఏళ్ల మదుసుధన్, బండారు జగదీశ్, మంజుల, కవిత, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

యుద్ధనౌక గద్దర్ మృతి తీరనిలోటు



గోవిందరావుపేట : గద్దర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



వాజేడు: గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పంచాయతీ కార్మికులు

ములుగు రూరల్: ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ మృతి రాష్ట్రానికి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 1969 తెలంగాణ రైతాంగ పోరాటంలో గద్దర్ చురుకుగా పాల్గొన్నారని, తన పాటలతో ప్రజలను ఏకం చేసి మలి దశ ఉద్యమానికి ప్రాణం పోశారని కొనియాడారు. తన పాటలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంనాయక్, ఎల్లారెడ్డి, సుధాకర్, శ్రీకాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

వాజేడు: ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ కృషి వెలకట్టలేనిదని కొనియాడారు.

కారులో మంటలు

ములుగు: కారులో మంటలు చెలరేగాయి. అదృష్టవశాత్తు అందులో ఉన్న ప్రయాణికులు చాకచక్యంగా తప్పించుకున్నారు. ఈ సంఘటన ములుగు మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రజాపతి హోటల్ నడుపుతున్న ఆశాడపు దేవేందర్ ఓపని నిమిత్తం ములుగు చేరుకొని పత్తిపల్లి రోడ్ మీదుగా ఏరియా ఆస్పత్రి దగ్గరకు చేరుకున్నారు. మండలంలోని జంగాలపల్లి సమీపంలో గల ఇంచర్ల గట్టమ్మ వద్దకు రాగానే కారులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో ఆయన కారులో నుంచి చాకచక్యంగా తప్పించుకొని బయట పడ్డారు. ఈ క్రమంలో ఆయన కుడికాలు కాలిపోగా తీవ్ర గాయం అయినట్లు తెలిపారు. గమనించి స్థానికులు క్షతగాత్రున్ని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం ఒదించినట్లు తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న ములుగు సీఐ మేకల రంజిత్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గురైన కారును పరిశీలించారు. స్థానికులను విషయం అడిగితెలుసుకున్నారు. కాగా దేవేందర్ పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలసింది.

చర్య తీసుకోవాలి

ములుగు రూరల్: గోవిందరావుపేట మండలంలోని వైన్స్ షాపు యజమానులు అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపడుతున్నారని, బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ములుగు ఎక్సైజ్ ఎస్సై రాజన్నకు సోమవారం వినతిపత్రం అందించారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడంతో పాటు , కల్తీ మద్యం విక్రయిస్తున్నారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడుతున్న మద్యం షాపు యజమానులపై ఎక్సైజ్ అధికారులు చర్య తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కవిత, జ్యోతి, సీపీఎం నాయకులు పొదిళ్ల చిట్టిబాబు, ఉపేంద్రాచారి, రజిత తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన జెడ్పీచైర్‌పర్సన్



ములుగు: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జిల్లా జెడ్పీచైర్ పర్సన్ బడే నాగజ్యోతి హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందించారు. ములుగు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లా వరదతో నిండిపోయిందని తెలిపారు. వరద ముంపునకు గురైన ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర మంత్రులు సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌తో పాటు పలువురు మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారని వివరించారు. దీంతో సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆమె పేర్కొన్నారు.

స్వగ్రామాలకు తరలింపు



ఏటూరునాగారం: మండలంలోని ఎలిశెట్టిపల్లి, అల్లంవారిఘణపురం గ్రామాల వరద బాధితులను సోమవారం చెల్పాకలోని పునరావాస కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు పడవలో తరలించారు. ఈనెల 5వ తేదీ నుంచి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న ముంపు ప్రాంతాల ప్రజలు ఇళ్లకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందిలేదని గుర్తించిన అధికారులు మళ్లీ వారిని సురక్షితంగా స్వగ్రామాలకు తరలించారు. ఎలిశెట్టిపల్లి వద్ద ఉన్న జంపన్నవాగు తగ్గడంతో వారిని తరలించినట్లు కార్యదర్శి సందీప్ తెలిపారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం



బాధితులకు సరుకులు అందజేస్తున్న ప్రహ్లాద్

ఎస్ఎస్‌తాడ్వాయి: ఇటీవలన కురిసిన వర్షాలతో వరద ముంపునకు గురైన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర ప్రహ్లాద్ స్పష్టం చేశారు. వ్రిధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మేడారం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు గ్రామాలకు చెందిన వరద బాధితుల కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సాయం అందించి ఆదుకుంటుందన్నారు. బాధితులు అధైర్య పడొద్దని, సీఎం కేసీఆర్ అండగా నిలుస్తారని భరోసానిచ్చారు. ఆపదలో ఉన్న బాధితులకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు చేయూత నివ్వాలని పిలుపునిచ్చారు. వరద బాధితులకు తమవంతు సాయం ఉటుందన్నారు. అనంతరం వరద ముంపునకు గురైన ఇళ్లను పరిశీలించారు. అంతకుముందు సమ్మక్క- సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ గొంది వాణిశ్రీ, మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మండల మాజీ అధ్యక్షుడు మోహన్‌రావు, ఉప సర్పంచ్ అలేటి ఇంద్రాసేనారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు దిలావర్‌ఖాన్, నాయకులు పత్తి గోపాల్‌రెడ్డి, ఎనగంటి భద్రయ్య, సయ్యద్ హుస్సేన్, పత్తి గోపాల్ రెడ్డి, గుర్రం సమ్మిరెడ్డి, ఎండీ రఫీక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ ఉద్యమం



రాస్తారోకో చేస్తున్న పంచాయతీ కార్మికులు

వెంకటాపురం(ఎం): గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలోని తాళ్లపాడులో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్మికులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు 33 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని కోరారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చెవుల రాజయ్య, కొయ్యల రవీందర్, సాంబయ్య, శంకర్, ప్రభాకర్, రమేష్, శ్రీధర్, శేఖర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న నాయకులు

వాజేడు: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆకృత్యాలు అధికమవుతున్నాయని ఆరోపించారు. దేశంలో ఆదివాసీలకు కనీస రక్షణ కరువైందని విమర్శించారు. మణిపూర్‌లో మూడు నెలలుగా కుకి, నాగ తెగల గిరిజనులపై మైతే కులాల వారు చేసిన అమానవీయ చర్యలకు యవత్ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైందన్నారు. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ఫారెస్టు కంజర్వేటివ్ చట్టం 1/70తో పెసా, అటవీ హక్కుల చట్టాల ఉల్లంఘనే అవుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 11 గిరిజనేతర కులాలను గిరిజనుల్లో కలపాలని శాసన సభ తీర్మానం చేయడం చారిత్రాత్మిక తప్పిదమని ఆరోపించారు. ఆదివాసీలపై చిన్నచూపు చూస్తే సహించేది లేదన్నారు. ఈనె 9వ తేదీన ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు చంత సోమరాజు, పూనెం రామచందర, నర్సింహమూర్తి, సతీష్, మల్లికార్జున్, పాపారావు, మహేష్, కిరణ్ పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాన్ని సమష్టిగా ఎదుర్కొందాం



నిత్యావసర సరుకులు అందజేస్తున్న తస్లీమా

వెంకటాపురం(ఎం): ప్రకృతి వైపరీత్యాన్ని సమష్టిగా ఎదుర్కొందామని భూపాలపల్లి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మండలంలోని మలయ్యపల్లిలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా తస్లీమా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంతో ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇలాంటి విపత్కర సమయంలో బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దాతలు ముందుకొచ్చి బాధితులకు సాయం అందించాలని పిలుపునిచ్చారు. వదర బాధితులు అధైర్య పడొద్దని మనోధైర్యం కల్పించారు. బీఆర్ఎస్ నాయకుడు జాటోతు జగరాం ఉన్నారు.

లక్నవరం కాల్వ గండ్లను పూడ్చాలి



రైతులతో కలిసి రాస్తారోకో చేస్తున్న నాయకులు

ములుగు రూరల్: వరద కారణంగా లక్నవరం కాలువకు గండ్లు పడడంతో రైతులు పంట సాగుకు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే గండ్లను పూడ్చాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా కాలువకు గండ్లు పడడంతో పంట సాగుకు ఆలస్యమవుతుందన్నారు. వరద మూలంగా నాట్లు వేసినా పంట పొలాల్లో ఇసుక మేటలు ఏర్పడడంతో రైతులు నష్టపోయారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి టెండర్ల ద్వారా కాకుండా నామినేషన్ పద్దతిలో పనులను కేటాయించాలన్నారు. త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చొరవ చూపాలని ఆయన కోరారు. కాల్వ మరమ్మతు పనులు మూడు రోజుల్లో ప్రారంభించని పక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల వెంకట్‌రెడ్డి, రామస్వామి, సత్తిరెడ్డి, నర్సయ్య, రాకేష్, లక్ష్మణ్, పాపిరెడ్డి, యాదిరెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ గిరి

కన్నాయిగూడెం: సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంసీహెచ్ డాక్టర్ గిరి అన్నారు. మండలంలోని గంగగూడెంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ఫివర్ సర్వే చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరం, జలుబు ఉంటే వైద్యులను సంప్రదించాలని అన్నారు. అనంతరం గ్రామంలో దోమల మందును పిచికారీ చేశారు. ఎంసీహెచ్ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు